# నేటి విద్యార్థులే రేపటి సారధులు

- టి. జి. ఒ. అధ్యక్షులు ఏలూరి



5

కెరటం
( సామాన్యుడి ఆయుధం )
న్యూస్

సోమవారం 17 ఫిబ్రవరి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# క్రీడా స్ఫూర్తిని చాటండి..

- క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన తుమ్మల యుగంధర్..
- తుమ్మల యుగంధర్ కు స్వాగతం పలికిన నిర్వాహకులు



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆడి తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి క్రికెట్ క్రీడలో రాణించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తుమ్మల యుగంధర్ అన్నారు. ఆదివారం ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో రాజీవ్ గాంధీ మెమోరియల్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు. తొలుత మంత్రి తనయుడు తుమ్మల యుగంధర్ కు క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు మహమ్మద్ మతీన్, సాయినిరంజన్ ఫరీద్ ఖాద్రి, సీనియర్ క్రీడాకారిణి అంజలిలు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. క్రీడాకారుల పరిచయ కార్యక్రమం అనంతరం టాస్ వేసి టోర్నమెంట్ ని ప్రారంభించారు. టోర్నమెంట్ ప్రారంభం ముందు తుమ్మల యుగంధర్ బ్యాటింగ్ చేసి క్రీడాకారుల్లో నూతన ఉత్తేజాన్ని నింపారు. తొలి మ్యాచ్‌లో కొత్తగూడెం అర్బన్, ఖమ్మం అర్బన్ టీమ్ లు పాల్గొనగా టాస్ గెలిచిన ఖమ్మం అర్బన్ టీమ్ బ్యాటింగ్ చేసింది. మొత్తం 17 మండల స్థాయి గ్రామీణ క్రికెట్ క్రీడాకారులు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి మిగతా 2లో..

జొన్నరొట్టె...కొరివి పచ్చడి..

## ఆహా ఏమి రుచి..

- ప్రేమతో ఏది పెట్టినా పరమాన్నమే...!
- మంత్రి పొంగులేటి శీనన్న



**రఘునాథపాలెం, కెరటం న్యూస్ ప్రతినిధి**

జొన్న రొట్టె.... కొరివి పచ్చడి అంటే నాకు ఎంతో ఇష్టం... ప్రేమతో ఏది పెట్టినా అది పరమాన్నమే.... మీ ఆతిథ్యం నాకు సంతోషాన్నిచ్చిందని.... తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రఘునాథపాలెం మండలం పుటానితండాలో ఆదివారం జరిగిన మూడ్ బాలాజీ కుమార్తె వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరైన ఆయన వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు. జొన్నరొట్టెలు తింటూ కాసేపు అక్కడి నాయకులతో సరదాగా ముచ్చటించారు.

# కులాంతర వివాహల ప్రత్యేక రక్షణ చట్టం చేయాలి

- కులాంతర వివాహాల ప్రోత్సాహం రూ. 10 లక్షలకు పెంచాలి
- కులాంతర వివాహాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహించాలి
- కేవీపీఎస్ ఆధ్వర్యంలో కుల మతాంతర వివాహితుల అభినందన సభ



3



## పాలేరు, ఖమ్మం నియోజకవర్గాల్లో మంత్రి పొంగులేటి పర్యటన

4



# మేమెంతో మాకంత వాటా ఇవ్వాల్సిందే...

4

## కార్మిక చట్టాలు రక్షణ కోసం పోరాడండి

- TUCI జిల్లా కార్యదర్శి జి రామయ్య పిలుపు







**కారేపల్లి కెరటం న్యూస్ ప్రతినిధి**

కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులపై దాడి కొనసాగిస్తూ కార్మికులను కట్టు బానిసలు చేసే విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాడాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా( టి యు సి ఐ) జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య డిమాండ్ చేశారు, ఈరోజు కారేపల్లి మండల కేంద్రంలో టియుసిఐ కారేపల్లి కామేపల్లి ఏరియా మహాసభ ధారావత్ సక్రు అధ్యక్షతన జరిగింది దీనిలో జి రామయ్య మాట్లాడుతూ సంఘటిత ఆ సంఘటిత కార్మిక వర్గం కార్మిక చట్టాల రక్షణ కోసం మరో పోరాటానికి సన్నద్ధం కావాలని మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని వారి కోరారు కేంద్ర రాష్ట్ర పాలకులు కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని వాగ్దానాలు చేస్తున్నారే తప్ప ఏండ్లు గడుస్తున్న కార్మికులను చట్టబద్ధమైన హక్కులు కల్పించడంలో పాలకులు ఘోరంగా విఫలమయ్యారని వారి విమర్శించారు గ్రామపంచాయతీ ఆశ అంగన్వాడి భవన నిర్మాణం ఆటో తదితర రంగాల కార్మికులకు పనికి భద్రత కల్పించాలని వారి డిమాండ్ చేశారు రాష్ట్ర పాలకులు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కోరారు, అదేవిధంగా తెలంగాణలో కార్మిక మంత్రిని వెంటనే ఏర్పాటు చేసి 75 జీవోలను గెజిట్ చేయాలని వారి డిమాండ్ చేశారు పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు మాదారం స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణను వెంటనే ఉపసంహరించుకోవాలని దానిలో పనిచేస్తున్న వివిధ రంగాల కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఆటో మోటార్ కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు దీనికంటే ముందు టి యు సి ఐ జెండాను ధారావత్ సక్రు ఎగరవేశారు ఈ సభలో టి యు సి ఐ నాయకులు పెరబోయిన వెంకన్న, ఖైరుద్దీన్, జోగా నాగేశ్వరరావు, రైతు సంఘం నాయకులు గూగుల్ తేజ, పి వై ఎల్ జిల్లా కార్యదర్శి ఎన్ వి రాకేష్ నూకల రమేష్ గద్దల రమేష్ బద్రి నాయక్ దేవా బండారు కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు..

# క్రీడా స్ఫూర్తిని చాటండి..

(మొదటిపేజీ తరువాయి..)

హాజరై ఈ పోటీలలో పాల్గొనేందుకు వచ్చారు.. కల్లూరు ప్రాంతంలో కూడా ఇదేరోజు ప్రారంభమయింది. ఒక రోజు మాత్రమే కల్లూరులో టోర్నమెంట్ జరుగగా ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో 5 రోజులపాటు జరిగే క్రికెట్ టోర్నమె%శీ%ట్లో క్రీడాకారుల జట్లు తమ అదృష్టాన్ని పరీక్షించు కోనున్నాయి. గెలుపొందిన విజేతలకు రూలింగ్ ట్రోఫీని బాబురావు జ్ఞాపకార్ధంగా బహుమతులు అందజేయ బడుతుంది. ఈసందర్భంగా మంత్రి తుమ్మల తనయుడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ... ప్రతి క్రీడా పోటీలలో గెలుపు ఓటములు సహజమని, ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో ఆడుతూ... తమ క్రీడా నైపుణ్యాన్ని చాటుకోవాలని కోరారు. గ్రామీణ స్థాయి నుంచి క్రీడలపట్ల ఆసక్తి ఉన్న క్రీడాకారులు క్రికెట్ విభాగంలో రాష్ట్ర,



జాతీయస్థాయిలో రాణిస్తూ ఖమ్మంకు పేరు ప్రఖ్యాతులు తీసుకు రావాలని ఆయన ఆకాంక్షించారు. తెలంగాణ జిల్లాల క్రికెట్ అసోసియేషన్ సౌజన్యంతో జరిగే టోర్నమెంట్‌కు నిర్వాహకులు మహమ్మద్ మతీన్, సాయి నిరంజన్, ఫరీద్ ఖాద్రి లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈమేరకు నిర్వాహకులు తుమ్మల యుగంధర్ కు, టోర్నమెంట్ ప్రారంభోత్సవ సహాయకులు మహమ్మద్ అష్రీఫ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు నాగేశ్వరావు, మారుతి శ్రీను, ఇమ్రాన్, సిద్దు, కుక్కల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నలభై ఏండ్లకు కలుసుకున్నారు..

- ఆనందాలు పంచుకున్నారు..
- ఘనంగా 1984 కానిస్టేబుల్ బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం

**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఉద్యోగంలో కలుసుకున్నారు... కులమతాలు వయోభేదాలు తేడా లేకుండా ఉద్యోగంలో ఆత్మీయంగా కలిసి మెలిసి పనిచేశారు. ఉద్యోగ విధుల్లో భాగంగా 40 ఏండ్లుగా వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహించి శనివారం ఖమ్మంలో ఆత్మీయ కలయికకు శ్రీకారం చుట్టారు. నాలుగు దశాబ్దాల తర్వాత కలుసుకున్న ఆ కానిస్టేబుల్ 1984 బ్యాచ్ ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. కలుసుకున్నదే తడవుగా కుటుంబ యోగక్షేమాలు తెలుసుకొని ఒకరినొకరు ఆత్మీయంగా ఆలింగనం చేసుకుని సంతోషం పంచుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... ఖమ్మం జిల్లాలో 1984 కానిస్టేబుల్ బ్యాచ్ చెంది న కానిస్టేబుల్ శిక్షణ పొంది వివిధ హోదాలో ప్రమోషన్లు



అయ్యి రిటైర్మెంట్ అయినా వారు ఆదివారం ఖమ్మంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహి ంచడం జరిగింది. దాదాపు 40 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా వారు తెలియజేసినారు. ఇలా ఫ్రెండ్స్‌ని కలిసి అందరితో సంతోషంగా గడపటం చాలా ఆనందంగా అనిపించిందని ఈ సందర్భంగా వారు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో అజ్మతుల్లా శ్రీనివాసరావు లక్ష్మయ్య హైమతుల్లా శ్రీ ఆంజనేయులు రామారావు ముజహిల్ హుస్సేన్ అజీజ్ శ్రీహరి రావు షరీఫ్ శ్రీహరి దయాకర్ తదితర ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవితను కలిసిన మాజీ ఎమ్మెల్యే చంద్రావతి

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

వైరా మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యురాలు డాక్టర్ బాణోత్ చంద్రావతి ఆదివారం ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి ఫౌండర్ కల్వకుంట్ల కవితను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... ఖమ్మం జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ శక్తి వంచన లేకుండా కృషి చేయాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఏడాది ప్రజా వ్యతిరేక పాలనపై ప్రజల్లో అవగాహన కల్పించి, సంక్షేమ పథకాల



కొనసాగింపులో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న తప్పుడు విధానాలు, రైతు రుణమాఫీ, రైతుబంధు లాంటి కీలక పథకాలను అమలు చేయడంలో చేస్తున్న నిర్లక్ష్యం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. తాజాగా కులగణన పేరుతో రాష్ట్ర ప్రజలను, ముఖ్యంగా బీసీలను మరో మోసం చేయడం కాంగ్రెస్ పార్టీ పనితీరుకు అద్దం పడుతుందని కవిత అన్నారు. ఈ సందర్భంగా డా బాణోత్ చంద్రావతి ఎమ్మెల్సీ కవితకు అభినందనలు తెలిపారు.

# కులాంతర వివాహాల ప్రత్యేక రక్షణ చట్టం చేయాలి







- **కులాంతర వివాహాల ప్రోత్సాహం రూ. 10 లక్షలకు పెంచాలి**
- **కులాంతర వివాహాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహించాలి**
- **కేవీపీఎస్ ఆధ్వర్యంలో కుల మతాంతర వివాహితుల అభినందన సభ**

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లు కులాంతర వివాహాలు కుల రహిత సమాజ స్థాపనకు బాటలు వేస్తాయని, కులాంతర వివాహితుల ప్రత్యేక రక్షణకు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేయాలని, కులాంతర వివాహాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ కోరారు. కుల మతాంతర వివాహితుల ఆత్మీయ అభినందన సభ ఆదివారం న ఘనంగా స్థానిక ఎన్నెస్పి క్యాంప్ లోని మంచికంటి ఫంక్షన్ హాల్ లో జరిగింది. కులాంతర వివాహితుల సంక్షేమ సంఘం, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన ఆత్మీయ సమ్మేళనం సభకు కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐద్వా రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి, ప్రముఖ వైద్యులు డా. ఎం ఎఫ్ గోపినాథ్, సామాజిక విశ్లేషకులు డా. బి.వి. రాఘవులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ముత్తమాల ప్రసాద్, వైరా మాజీ ఎంపిపి బొంతు సమత, సి.ఎ.ఎ జిల్లా నాయకులు విజయ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ చేకూరి రమేష్, జార్జిరెడ్డి పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు మంద సురేష్ పిఎన్ఎం జిల్లా కార్యదర్శి వి. సదానందం తదితరులు ప్రసంగించారు. కులాంతర వివాహితుల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు చింతా కొండల్ రావు, బోట్ల సాగర్ లు సందేశాలిచ్చారు. ఆదర్శ దంపతులను ఘనంగా శాలువాలు కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండి రమేష్, కెవిపిఎస్ జిల్లా నాయకులు పాపిట్ల సత్యనారాయణ, నకరికంటి చిరంజీవి, ఆర్ ప్రకాష్ నాయకులు మాచర్ల గోపాల్, మహేందర్, పగిడిపల్లి వెంకట్రావు, చాట్ల రాము, ఐలపోగు రామనాథం, శ్యామల, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## వడ్డూరి సీతమ్మకు ఘన నివాళులు



కారేపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి

తిరుమలాయపాలెం గ్రామానికి చెందిన వడ్డూరి సీతమ్మ 68 సం,, అనారోగ్యంతో మృతి చెందాగా ఈరోజు దశదినకర్మ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, సింగరేణి మండల కార్యదర్శి కే నరేంద్ర తిరుమలపాలెంలో ఆదివారం సీతమ్మ పూలమాల వేసి నివాళులర్పించారు. మృతురాలు సీతమ్మకు ముగ్గురు కుమారులు. పుల్లయ్య.వీరబాబు.శ్రీను. రెండవ కుమారుడు వడ్డూరి వీరబాబు సింగరేణి మండలం మాణిక్యారం సిపిఎం గ్రామ శాఖ సభ్యుడిగా పనిచేస్తున్నాడు. సీతమ్మ తన పుత్రులను మంచి మార్గంలో పెంచి కమ్యూనిస్టులుగా తీర్చిదిద్దనదని వారు ప్రజా సమస్యలపై పోరాడుతూ సమాజ స్థాపన ద్యేయంగా పని చేస్తున్నారని సీతమ్మ మృతి సిపిఎం కు తీరని లోటు అని కొనియాడారు వడ్డూరి సీతమ్మకు సంతాపం తెలియజేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు నివాళులు అర్పించిన వారిలో మాణిక్యర%శీ% గ్రామ శాఖ కార్యదర్శి, మండల కమిటీ సభ్యులు పోతర్ల నాగేశ్వరరావు. మాణిక్యారం మాజీ సర్పంచ్ భూక్య రంగారావు, బత్తుల బాబు, సిపిఐ నాయకులు వెంకటరెడ్డి, వల్లపు మల్లయ్య. వేపాకుల వీరభద్రం పోలేపల్లి రవి అనుసూరి శ్రీనివాసరావు.డేగట రాజు, కరపటి లక్ష్మయ్య, పాయం వెంకటేశ్వర్లు, నాన్న బాల మల్లయ్య కుటుంబ సభ్యులు తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

# గత ప్రభుత్వం చేసిన తప్పిదాలు చేయకండి

**సీపీఎం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్**

ఖమ్మం టూ టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి





సరైన శాస్త్రీయత లేకుండా కాంట్రాక్టర్ ల కోసం అనాటి ప్రభుత్వం బస్సు డిపో రోడ్ లో డివైడర్ లు కట్టి డిపో రోడ్ ను అస్తవ్యస్తంగా చేశారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని బస్సు డిపో రోడ్ ను 100 అడుగుల రోడ్ గా విస్తరణ చేయాలని %జూవీ% పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ డిమాండ్ చేశారు. ఆదివారం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో డిపో రోడ్ ను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా డిపో రోడ్ లో డివైడర్ లను తొలిగించిన రోడ్ ను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా తమ పార్టీ ఆధ్వర్యంలో ట్రాఫిక్ ను దృష్టిలో ఉంచుకుని డిపో రోడ్ ను వెడల్పు చేయాలని ఆందోళనలు చేసామని తెలిపారు. నూతన బస్టాండ్ బైపాస్ రోడ్ వైపు రావడం ఫలితంగా డిపో రోడ్ లో ట్రాఫిక్ బాగా పెరిగి వాహనదారులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు అని, డిపో రోడ్ లో చిన్న వెహికల్ ఆగినా ట్రాఫిక్ విపరీతంగా జామ్ అవుతుంది అని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం నిధులు కేటాయించి రోడ్ వెడల్పు చేయకుండా కాంట్రాక్టర్ ల లాభాలు కోసం కేవలం ఎటువంటి శాస్త్రీయత లేకుండా కేవలం డివైడర్ లు మాత్రమే కట్టి ట్రాఫిక్ సమస్యను మరింత తీవ్రతరం చేశారని విమర్శించారు. ఇప్పుడు జిల్లా మంత్రి జోక్యం చేసుకుని భవిష్యత్తు ట్రాఫిక్ దృష్టిలో ఉంచుకుని 100 అడుగుల రోడ్ గా వెడల్పు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పుడు కేవలం అధికారులు డివైడర్ లు మాత్రమే తొలిగిస్తే సమస్య పరిష్కారం కాదు అని స్పష్టం చేశారు. రోడ్ వెడల్పు చేసి ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు టి.విష్ణు వర్ధన్, నాయకులు భుక్యా ఉపేంద్ర, జె వెంకన్న బాబు, %ూఖ% హుస్సేన్, నాగేశ్వరరావు, ఏటా రాజేష్, మల్లికార్జున్ రెడ్డి, గుమ్మడి బిక్షం, వినోద్ , షఫీ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నవ దంపతులకు ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు





హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన వధూవరులు సాయి సృజన్ -రమ్య మాలిక లక్ష్మీలకు తన ఆశీస్సులు అందజేశారు.ఎంపీ రవిచంద్ర సమీప బంధువులు గుండ్లపల్లి రామారావు-నిర్మల కుమారుడు సాయి సృజన్ పెళ్లి రాజమండ్రి వాస్తవ్యులు రుద్రగడ శ్రీనివాస్-మంగతాయారుల ఏకైక కుమార్తె రమ్య మాలిక లక్ష్మీతో ఈనెల 12వతేదీన బుధవారం రాత్రి ఘనంగా జరిగింది.రాజమండ్రిలోని ఆర్ట్స్ కాలేజీ రోడ్డులో ఉన్న మంజీర ఇంటర్నేషనల్ కన్వెన్షన్ హాలులో జరిగిన పెళ్లి జరుగగా,వీరి రిసెప్షన్ గండిపేట మండలం మంచిరేవుల ఎఎస్ క్లాసిక్ కన్వెన్షన్ హాల్ లో శనివారం రాత్రి ఘనంగా ఏర్పాటైంది.ఈ వివాహ విందుకు ఎంపీ వద్దిరాజు హాజరై అక్షింతలు వేసి నూతన వధూవరులు సాయి సృజన్ -రమ్య మాలిక లక్ష్మీలను ఆశీర్వదించారు.వారి తల్లిదండ్రులు గుండ్లపల్లి రామారావు-నిర్మల,రుద్రగడ శ్రీనివాస్-మంగతాయారు, రామారావు తమ్ముడు, ప్రముఖ న్యాయవాది,బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శేషగిరిరావు, వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు ఎంపీ వద్దిరాజు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# ఉద్యమ సూర్యునికి ఎంపీ వద్దిరాజు శుభాకాంక్షలు

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయించి ప్రజల 70 ఏళ్ల కలను నిజం చేసిన మహానేత కేసీఆర్ అని ఆయన కొనియాడారు. పదేళ్ల కేసీఆర్ సుపరిపాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెంది బంగారు మయం అయ్యిందని ఒక ప్రకటనలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.రాష్ట్ర ఏర్పాటుకు ముందు అందరూ కూడా దండుగ అనుకున్న వ్యవసాయాన్ని పండుగ అని ఆచరణలో నిరూపించిన మహనీయులు కేసీఆర్ అని ఎంపీ వద్దిరాజు వివరించారు. గోదావరి జలాలు వృధాగా సముద్రం పాలవ్వ కుండా మహత్తరమైన కాళేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని చేపట్టి రికార్డు సమయంలో పూర్తి గావించి తెలంగాణను సస్యశ్యామలంగా తీర్చిదిద్దిన దార్శనికులు కేసీఆర్ అని ఎంపీ రవిచంద్ర ప్రస్తుతించారు. కేసీఆర్ పెద్ద సంఖ్యలో గురుకులాలను నెలకొల్పి అన్ని వర్గాల వారికి ఇంగ్లీష్ మీడియంలో నాణ్యతా ప్రమాణాలతో కూడిన ఉచిత విద్యతో పాటు పోషకాహారాన్ని అందించారని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధకులు, తెలంగాణ అభివృద్ధి ప్రధాత, తెలంగాణ జాతిపిత జన్మదినం సందర్భంగా సోమవారం (నేడు) మనమందరం పెద్ద సంఖ్యలో మొక్కలు నాటుదామని బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు, శ్రేయోభిలాషులకు ఎంపీ వద్దిరాజు పిలుపునిచ్చారు.

# నాడు ఉద్యమ నేత....

- నేడు ఆయన ముద్దుల కూతురు..
- ఆర్జేసి కృష్ణ ఇంటికి ఎమ్మెల్సీ కవిత
- ఘన స్వాగతం పలికిన కృష్ణ కుటుంబం





**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి**

నాడు తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం సాగిన మహోద్యమంలో సీమాంధ్ర పాలకుల దాడులకు తెలంగాణ ప్రాంతం అన్ని విధాల అన్యాయానికి గురైన సమయం అది.... ఆ సమయంలో తెలంగాణ ఉద్యమాన్ని శిఖరాగ్రానికి చేర్చి 70 ఏళ్లుగా స్వ రాష్ట్ర కలను సహకారం చేసిన తెలంగాణ ఉద్యమ దివిటీ కెసిఆర్ నాడు ఖమ్మంలో సేద తీరిన ఇంటికి.. ఆయన ముద్దుల కూతురు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కూడా అదే ఇంటికి వచ్చి ఆ ఇంట్లో కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా తమ అనుభూతులు పంచుకున్నారు. ఆ ఇల్లు మరెవరిదో కాదు... ఖమ్మంలోని ఎస్బిఐటీ విద్యా సంస్థల అధినేత, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, తెలంగాణ రాష్ట్రంలోని రెండో అతిపెద్ద ఖమ్మం వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ ఆర్ జె సి కృష్ణ నివాసం కావడం గమనార్హం. శనివారం ఖమ్మం నగరంలో పలు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఖమ్మం నగరానికి వచ్చిన తెలంగాణా జాగృతి అధ్యక్షురాలు, ఎం.ఎల్.సి. కల్వకుంట్ల కవిత బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ ఆహ్వానం మేరకు ఆయన స్వగృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్జేసీ కృష్ణ ఎమ్మెల్సీ కవితకు బొకే అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం కవిత కు సారే అందించారు. ఈ కార్యక్రమం లో పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ ప్రభుత్వ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ



**ఖమ్మం, కెరటం న్యూస్ ప్రతినిధి**

తెలంగాణ ముదిరాజ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం హైదరాబాదులోని క్యాంప్ ఆఫీస్‌లో ఆవిష్కరించారు. రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు (ఎక్సైజ్ సీఐ), ప్రధాన కార్యదర్శి జంగయ్య (సీఐ), రాష్ట్ర కోఆర్డినేటర్ తురక మహేశ్ ముదిరాజ్ పాల్గొన్నారు.

# పాలేరు, ఖమ్మం నియోజకవర్గాల్లో మంత్రి పొంగులేటి పర్యటన

**పాలేరు ప్రతినిధి, కెరటం న్యూస్**

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు, ఖమ్మం నియోజకవర్గాల్లో ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా కూసుమంచి మండలం నాయకన్ గూడెంలో జరిగిన కందుల లక్ష్మయ్య కుమారుని వివాహానికి, కూసుమంచిలోని ఎస్ఆర్ బ్రదర్స్ ఫంక్షన్ హాల్లో పార్తబోయిన లక్ష్మయ్య కుమారుని వివాహానికి హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. నేలకొండపల్లి మండలం అనాసాగరంలో జరిగిన తాటికొండ శ్రీనివాసరావు



కుమారుని అన్నప్రాసన వేడుకకు, ఖమ్మం రూరల్ మండలంలోని గుర్రాలపాడులో జరిగిన బుర్ర ఉపేందర్ కుమారుని అన్నప్రాసన వేడుకకు హాజరయ్యారు. చిన్నారులను ఆశీర్వదించారు. రెడ్డిపల్లిలో టెంకటి శ్రీనివాసరావు కుమారుని వివాహానికి, రఘునాథపాలెం మండలం పుటాని



తండా గ్రామంలో జరిగిన మూడ్ బాలాజీ కుమార్తె వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు.

# ఖమ్మంలో రేపు మిర్చి రైతుల మహా ధర్నా

**కొణిజర్ల, కెరటం న్యూస్ ప్రతినిధి**

మిర్చి క్వింటాళ్ల కు ఇరవై ఐదు వేల రూపాయలు ధర నిర్ణయించి ప్రభుత్వం కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 18 మంగళవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్ వద్ద రైతుల మహా ధర్నా జయప్రదం చేయాలని కోరుతూ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కొణిజర్ల మండలం పలు గ్రామాల్లో మిర్చి కలాలు, మిర్చి తోటలో రైతులను కలుసుకొని విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ మాట్లాడుతూ దేశంలో అత్యధిక విస్తీర్ణంలో ఖమ్మం పరిసర ప్రాంతాల్లో మిర్చి సాగు అవుతున్న నేపథ్యంలో ఖమ్మం లో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు



రాంబాబు , తాళ్ళపల్లి కృష్ణ డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 18 ఖమ్మం వ్యవసాయ మార్కెట్ వద్ద మిర్చి రైతులు ధర్నా జయప్రదం చేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు.తొలిత ఫిబ్రవరి 17 ధర్నా నేపథ్యంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ సోమవారం సెలవు దినాలు ప్రకటించిన కారణంగా ఫిబ్రవరి 18 మంగళవారం మహా ధర్నా ఉదయం 9 గంటలకు జరుగుతుంది అని అన్నారు. మిర్చి కింటాకు రూ 25000 ధర నిర్ణయించి ప్రభుత్వం నా ఫెడ్, మార్క్ ఫెడ్ సంస్థలు ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. గత సీజన్ ప్రారంభం లో మిర్చి కింటాకు ఇరవై మూడు వేల రూపాయలు ధర ఉంటే నేడు 12 వేల రూపాయలు ధర కూడా మార్కెట్లో రైతులకు లభించడం లేదని అన్నారు. దేశం లో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మిర్చి సాగు ఎక్కువ ఉందని అన్నారు , వైరస్, తెగుళ్లు, నల్లి బారిన పడి దిగుబడి తగ్గింది అని మరోవైపు సగం కి ధర పడిపోయి మిర్చి రైతులు ఆత్మహత్యలు కొనసాగుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించడం లేదని అన్నారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నా ఫెడ్ మార్క్ ఫెడ్ ద్వారా మిర్చి క్వింటాళ్ల కు ఇరవై ఐదు వేల రూపాయలు ధర నిర్ణయించి కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం నాయకులు చెరుకు మల్లి కుటుంబరావు, చింత నిప్పు నరసింహారావు, యాసా వెంకటేశ్వరరావు, వీరభద్రం, సాంబయ్య, చెరుకు మల్లి పురుషోత్తం, శివ, భద్రయ్య, బాబు రైతులు పాల్గొన్నారు.

# మేమెంతో మాకంత వాటా ఇవ్వాల్సిందే...

- దామాషా ప్రకారం మా వాటా తేల్చాలి
- మున్నూరుకాపు కులగణన రీ సర్వే చేయాలి
- లేకపోతే దశలవారీ ఉద్యమాలు తప్పవు



**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి**

ప్రభుత్వం దామాషా ప్రకారం మా వాటాను తేల్చాలని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ డిమాండ్ చేశారు. ఆదివారం ఖమ్మం నగరంలోని జమ్మిబండ సెంటర్ వద్ద ఉన్న అ సంఘం హాస్టల్ ప్రాంగణం లో రాష్ట్ర పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు పార నాగేశ్వరరావు అధ్యక్షతన ప్రభుత్వం కులగణన సర్వేలో మున్నూరుకాపు జనాభాను తక్కువగా చేసి చూపించడంపై రచ్చబండ కార్యక్రమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆకుల గాంధీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పసుపులేటి దేవేందర్, ట్రస్ట్ బోర్డ్ అధ్యక్ష, కార్యదర్శులు మేకల బిక్షమయ్య, కనిశెట్టి నర్సయ్య, గౌరవ సలహాదారులు మెంతుల శ్రీశైలం, టౌన్ అధ్యక్ష, కార్యదర్శులు మదూరి పూర్ణచందర్ రావు,ముత్యం ఉప్పల్ రావు, మాజీ కార్పొరేటర్ శీలంశెట్టి వీరభద్రం, పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ మారిశెట్టి వెంకటేశ్వరరావు వచ్చారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం జరిపిన కులగణన సర్వేలో తమ కుల జనాభాను తక్కువగా చూపించారని, సర్వే ను రీ సర్వే చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జనాభా ను తక్కువ చేసి చూపించడం వల్ల రాజ్యాంగ బద్ధంగా మాకు అందాల్సిన సంక్షేమ ఫలాలు మాకు దూరమవుతాయని అన్నారు. తక్షణమే తప్పుడు లెక్కను సరిచేసి మున్నూరుకాపు జనాభా లెక్కను పారదర్శకంగా చూపించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. నేడు కలెక్టరేట్ లో జరిగే ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసేందుకు మున్నూరుకాపు కుల జనాభా పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ రచ్చబండ కార్యక్రమంలో కార్పొరేటర్ లు తోట వీరభద్రం, మాటేటి నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు గుండపునేని నరసింహారావు, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ నాయకులు కేదాసు నర్సయ్య, మాజీ జడ్పిటిసి పసుపులేటి వెంకటి, మేకల నాగేందర్, పులిరాజు వెంకటేశ్వర్లు, శెట్టి భాస్కర్,పగడాల కిషోర్, గొట్టం శ్రీనివాసరావు, సముద్రాల శ్రీనివాసరావు, మాటేటి రామారావు, మాటేటి కిరణ్,మాటేటి రాకేష్, ఆకుల రాంబాబు, ఆకుల సురేష్, రాపర్తి రాజా పాల్గొన్నారు.

# నేటి విద్యార్థులే రేపటి సారధులు

- **టి. జి. ఒ. అధ్యక్షులు ఏలూరి**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**





నేటి విద్యార్థులే రేపటి సారధులని, ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు విద్యార్థులును కోరారు. ఆదివారం నాడు ఖమ్మం జిల్లా సైన్స్ మ్యూజియం లో పరిశసీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ నిర్వహించిన జిల్లా స్థాయి ప్రతిభాపాటవ పరీక్ష విజేతలకు బహుమతులు పంపణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లా విద్యారంగంలో పరిశసీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ట్రస్ట్ అధ్యక్షులు పరిశపుల్లయ్య అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో టిజిఒ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, పప్రభుత్వ పరీక్షా



అసిస్టెంట్ కమిషనర్ జిరమేష్, డిసి ఇబి కార్యదర్శి నారాయణ, ఖమ్మం మండల విద్యాధికారి కెవిశైలజాలక్ష్మి, ఎన్జీఓ జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్ మాట్లాడుతూ పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు ఆదర్శంగా తీసుకోవాలనికోరారు. కస్తూర్బాగాంధి బాలికల విభాగంలో ఖమ్మం రూరల్ పాఠశాల విద్యార్థినులు పి. కార్తీకరేణు ప్రధమ బహుమతి, సిహెచ్. కీర్తి ద్వితీయ బహుమతి గెల్చుకోగా, తృతీయ బహుమతి రఘునాధపాలెం విద్యార్థిని వి. తేజశ్రీ సాధించారు. జిల్లాపరిషత్, ప్రభుత్వ పాఠశాలల విభాగంలో జలగం నగర్ విద్యార్థిని పి. వెన్నెల ప్రధమ స్థానం సాధించగా, ద్వితీయ స్థానం టివియం మధిర విద్యార్థి సి. హెచ్. సాయిగౌతమ్, తృతీయ బహుమతి బల్లేపల్లి విద్యార్థిని చందాభావన సాధించారు.

**అట్టహాసంగా బహుమతి ప్రధానం**

పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ నిర్వహించిన ప్రతిభాపాటవ పరీక్ష విజేతలకు బహుమతి ప్రధానం అట్టహాసంగా జరిగింది. విజేతలకు అతిథులు ప్రశంసా పత్రము, జ్ఞాపిక, చెక్కులు అందించి ఆశీర్వదించారు. ఉదయం పరీక్షను ఖమ్మం జిల్లా విద్యాశాఖాధికారి ఇ. సోమశేఖర శర్మ ప్రారంభించగా కార్యక్రమంలో జగదీశ్వర్, శ్యాం సన్, రాయల రవికుమార్ సుబ్బారావు, పరిశ రాంమోహన్ రావు, వీరభద్రరావు, భాస్కరాచారి, వెంకట్రామిరెడ్డి భాగస్వములయ్యారు. పదవ తరగతి విద్యార్థులకు మెలకువలనుసైకాలజిస్ట్ తాళ్ళూరి లక్ష్మి వివరించగా ట్రస్ట్ సభ్యులు మహంకాళి స్వరాజ్యలక్ష్మి, పరిశ లక్ష్మిరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

## అన్నిహితుడు వేం రామచంద్రారెడ్డికిఎంపీ వద్దిరాజు శుభాకాంక్షలు





**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సన్నిహితులు వేం రామచంద్రారెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆయన చేత కేక్ కట్ చేయించి, శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర సన్నిహితులు మరికల్ పోత సుధీర్ కుమార్, చిరకాల అభిమాని గౌరీశెట్టి వినోద్ తదితరులు రాంచంద్రారెడ్డికి కేక్ తినిపించి హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు.

**ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మిత్రుడు సూరపనేని మురళి కలిసి వచ్చే నెల (మార్చి)16వతేదీ జరిగే తన కూతురు పెళ్లికి రావలసిందిగా కోరుతూ శుభలేఖ అందజేశారు. మురళి-విద్యుల్లత కూతురు సాయిశ్రావ్య పెళ్లి పశ్చిమ గోదావరి జిల్లా మొయ్యేరు వాస్తవ్యులు ఇంటూరి వీరన్న చౌదరి-పద్మావతిల కుమారుడు వెంకట్ అవినాష్ తో మార్చి 16వతేదీ రాత్రి 9:53గంటలకు రాజమండ్రి వెంకటేశ్వర నగర్ చెరుకూరి వీర్రాజు సుబ్బలక్ష్మి కన్వెన్షన్ హాలులో జరుగుతుంది. ఈ సందర్భంగా మురళి ఆదివారం తన మిత్రులు వేం రామచంద్రారెడ్డి, వేముల శ్రీనివాస్ రెడ్డిలతో పాటు ఎంపీ వద్దిరాజును కలిసి శుభలేఖ అందజేసి హృదయపూర్వకంగా ఆహ్వానించారు.

## పులిపాటి నగర్ డ్రైనేజ్ సమస్యలపై తుమ్మల యుగంధర్ కు వినతి





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం నగరం మమత హాస్పిటల్ రోడ్డు పులిపాటి నగర్ - 1 నుండి సాయి నగర్ వరకు ఈ మధ్యకాలంలో 25 లక్షలు పెట్టి సీసీ రోడ్డు వేసినందుకు గౌరవనీయులైన మంత్రి తుమ్మలకు గారికి 200 కుటుంబాల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . అలాగే ఈ ప్రాంతంలో డ్రైనేజ్ సమస్య ఉందని దాని నుండి వచ్చే దుర్వాసన వస్తుందని ఆ ప్రాంతంలో నివసించే 200 కుటుంబాల భరించలేకపోతున్నాయని , పక్కనే ఉన్న హాస్టల్ పిల్లలు కూడా ఇబ్బందులు పడుతున్న విషం పై గౌరవనీయులైన మంత్రి తుమ్మల గారికి విన్నవించగా వెంటనే స్పందించి సుమారుగా 15 లక్షలు విలువతో కూడిన మోడ్రన్ డ్రైనేజ్ నిర్మించడానికి శంకుస్థాపన చేస్తానని మాట ఇచ్చి వివరణ కోసం వారి కుమారుడు అయినా డాక్టర్ తుమ్మల యుగంధర్ పంపించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారిని పూల బొకేతో ఆహ్వానించి సన్మానించి ఆ ప్రాంతములో నెలకున్న సమస్యలను వివరించి చూపించి వినతి పత్రాన్ని అందించారు.

# సనాతన ధర్మం, సత్సంగం, భక్తి మార్గం





ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

విశ్వహిందూ పరిషత్ సనాతన ధర్మం , సత్సంగం, భక్తి మార్గం ప్రచారం చేసే భాగంగా ఆదివారం ఖమ్మం జిల్లాలో కొన్ని వేల మంది ప్రతినిత్యం కూడా భజన చేస్తూ దైవచింతనలో ఉండే భజన బృందాలు అందర్నీ సమన్వయం చేసే ఉద్దేశంతో ఆత్మీయ సమ్మేళనం జరిపింది. అందరూ సమాజానికి దేశానికి ఎంతో మేలు చేస్తున్నారు. ఇలా జిల్లాలో ఉన్న అన్ని భజన బృందాల్ని ఏకం చేసి వారికి మన సనాతన ధర్మం గురించి పూజా విధానం గురించి నామం, మంత్రం లో ఉన్న నిగూఢమైన అర్థాన్ని భావాన్ని తెలియచేసి భజన చేసేటప్పుడు నామం జపించేటప్పుడు ఆ భావంతో చేస్తే ఇంకా మంచి ఫలితాలు ఇస్తాయి, కావున సక్రమమైన విధానం ద్వారా ప్రతి హిందువుని జాగృతం చేసేందుకు విశ్వహిందూ పరిషత్ ఈ కార్యక్రమాన్ని శ్రీ రాజరాజేశ్వరి ఆలయం రోటరి నగర్, ఖమ్మం నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లాలో అన్ని మండలాలు గ్రామాల లో ఉన్న పలు భజన బృందాలు జిల్లా లో వున్న అన్ని గ్రామాల నుండి వెయ్యి మంది పైన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు, తిరుమల తిరుపతి దేవస్థానం భక్తులు, ఇస్కాన్ భక్తులు హిందూ ధర్మ ప్రచారకులు, రాష్ట్ర సత్సంగ్ అధ్యక్షులు పండరినాథ్, జిల్లా అధ్యక్షులు బోనాల రామకృష్ణ, కార్యదర్శి బొడ్డు కృష్ణ, జిల్లా సంఘటనా కార్యదర్శి చలమల వేంకటేశ్వర్లు, కోశాధికారి పసుమర్తి రవి, ఉపాధ్యక్షుడు నేరెళ్ల శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు కనగంటి నాగమణి, కట్టా వైదేహి, కృష్ణప్రియ, నగర కమిటీ శ్రీనివాసు, రాణి, రాజు, రవి, రాము, లక్ష్మీనారాయణ, భానుమతి, శశాంక్ తిరుమల తిరుపతి ధర్మ ప్రచారకులు వేంకట రాణా ప్రతాప్, వనం తేజశ్రీ లు పాల్గొన్నారు.